క్లుప్తంగా

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం


సతీశ్‌బాబును సన్మానిస్తున్న యువకులు

ఆసిఫాబాద్‌అర్బన్: ఆసిఫాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది భోనగిరి సతీశ్‌బాబు మూడోసారి ఎన్నికైన సందర్భంగా గురువారం ఆయనను జిల్లా కేంద్రంలో నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు యువకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆవిడపు ప్రణయ్, గడ్డల ప్రణయ్, సైదం నాగరాజు, సాగర్, అంజన్న, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి


శోభాబాయిని సన్మానిస్తున్న మహిళలు

ఇంద్రవెల్లి: రమాబాయి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని రమాయి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు తులజాపూరే శోభాబాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మిలింద్‌నగర్‌లోని త్రివర్ణ బుద్ధ విహార్‌ను సందర్శించి, గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. మహనీయుల అడుగు జాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో మహామాయి ఉపాసిక సంఘం అధ్యక్షురాలు మాయాబాయి, ఎంపీటీసీ ఆశబాయి, సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

లోకేశ్వరం: నిర్మల్‌లో వచ్చే నెల 2న మొల్లమాంబ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని కుమ్మర సంఘం జిల్లా కోశాధికారి తొడిశెట్టి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని గడ్‌చాందలో మొల్లమాంబ విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. ఆయన మాట్లాడుతూ కుమ్మర సంఘం సభ్యులు సకాలంలో రావాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం నాయకులు తొడిశెట్టి రవికాంత్, కొత్తపల్లి విఠల్, పాతుగంటి సాయన్న, రామకృష్ణ ఉన్నారు.

పోగొట్టుకున్న ట్యాబ్ అప్పగింత

నిర్మల్‌టౌన్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న రూ.15వేల విలువైన ట్యాబ్‌ను డిపో మేనేజర్ సాయన్న బాధితుడికి అప్పగించారు. పట్టణంలోని విశ్వనాథ్‌పేట్‌కు చెందిన పి.అఖిలేశ్ గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి నిర్మల్‌కు బస్సులో వచ్చాడు. బస్సులో అతడు మర్చిపోయిన ట్యాబ్‌ను సెక్యూరిటీ సిబ్బంది ఎస్.విఘ్నేశ్వర్‌రెడ్డి గమనించి డిపో మేనేజర్‌కు అందించాడు. డిపో మేనేజర్ వివరాలు తెలుసుకొని బాధితుడిని బస్టాండ్‌కు రప్పించి ట్యాబ్‌ను అందజేశారు. దీంతో విఘ్నేశ్వర్‌రెడ్డిని పలువురు అభినందించారు.

నేడు సర్పంచులకు సన్మానం

కైలాస్‌నగర్: జిల్లా స్థాయిలో ఇటీవల ఉత్తమ సర్పంచులుగా అవార్డులు అందుకున్న 27 మందిని శుక్రవారం రాష్ట్రస్థాయిలో సన్మానించనున్నారు. హైదరాబాద్‌లోని టీఎస్ ఐపార్డ్‌లో జరగనున్న కార్యక్రమానికి వారిని తరలించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావుల చేతుల మీదుగా సన్మానం అందుకోనున్నారు.

శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

సారంగపూర్: మండలంలోని ప్యారమూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, పాకాల ఫౌండేషన్ చైర్మన్ రాంచందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణరెడ్డి, అడెల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు చందు, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మాధవరావు ఉన్నారు.

చెట్లకొమ్మలు తొలగింపు

కడెం: మండలంలోని నవాబ్‌పేట్ గ్రామ సమీపంలో నిర్మల్–మంచిర్యాల ప్రధాన రహదారి పక్కన చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా మారాయి. ప్రయాణికులు ఇన్‌చార్జ్ తహసీల్దార్ చిన్నయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వీఆర్‌ఏతో వేలాడుతున్న చెట్టు కొమ్మలను తొలగింపజేశారు.


ఆసిఫాబాద్: పట్టువస్త్రాలు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి


కాగజ్‌నగర్‌టౌన్: కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు


ఆసిఫాబాద్: పూజలు చేస్తున్న అదనపు ఎస్పీ అచ్చేశ్వర్‌రావు

ఘనంగా రాములోరి కల్యాణం

జిల్లావ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం అర్చకులు వేదమంత్రోచ్చరణాలతో సీతారాముల కల్యాణం జరిపించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి వీక్షించారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ కోదండ రామాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మిలు స్వామివారిని దర్శించుకున్నారు. జెడ్పీచైర్‌పర్సన్.. స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను తీసుకువచ్చారు. కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం, భట్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సతీమణి రమాదేవి హాజరయ్యారు. భట్‌పల్లి శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ రామమందిరం, రైల్వే స్టేషన్ ఏరియాలోని రామాలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోనప్ప ఆయన సతీమణి రమాదేవి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రెబ్బనలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం ముగిశాక రెండు, మూడు వానరాలు ఉత్సవ విగ్రహాల చుట్టూ తిరిగాయి. ఆలయాల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. - సాక్షి నెట్‌వర్క్


దహెగాంలో..


రెబ్బెన: కోదండ రామాలయంలో ..


రెబ్బన: కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు


కెరమెరి: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు


తరలివచ్చిన భక్తులు


చింతలమానెపల్లి: ఖర్జెల్లి ఓంకార ఆశ్రమంలో..


పెంచికల్‌పేట్: కల్యాణంలో పాల్గొన భక్తులు


దహెగాం: రాములోరి ఎదుర్కోలు..


రెబ్బెనలో ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తూ..


సిర్పూర్(టి): కల్యాణ తంతులో అర్చకుడు


సిర్పూర్(టి): పాల్గొన్న భక్తులు


కాగజ్‌నగర్‌రూరల్: భట్‌పల్లి ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప


బెజ్జూర్: కల్యాణంలో పాల్గొన్న భక్తులు


రెబ్బన: తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకువస్తూ..


చింతలమానెపల్లి: హాజరైన భక్తులు


గోలేటిలో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు


వాంకిడి: పట్టువస్త్రాలు సమర్పిస్తున్న జెడ్పీటీసీ దంపతులు


కాగజ్‌నగర్‌టౌన్: పూజలో డాక్టర్ హరీశ్‌బాబు


కాగజ్‌నగర్‌రూరల్: రాస్పెల్లిలో ..


కౌటాల: తాటిపల్లి హనుమాన్ ఆలయంలో ..


ఆసిఫాబాద్: అన్నదానంలో భక్తులు


తిర్యాణి: రామాలయంలో..

చెట్ల కింద సేదతీరాల్సిందే..


బస్టాండ్ లేక దుకాణం ముందు కూర్చున్న ప్రయాణికులు

- కెరమెరిలో బస్టాండ్ లేకనే..
- ప్రయాణికుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

కెరమెరి: మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించకపోవడంతో ప్రయాణికులు చెట్ల కింద సేదతీరుతున్నారు. ఎండకు ఎండుతూ..వానకు తడుస్తూ..చలికి వణుకుతూ అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండలంలోని సుమారు 106 గ్రామాలు ఉన్నాయి. అందులో సుమారు 60 గ్రామాలకు పైగా ప్రజలు కెరమెరిలో జరిగే వారసంతకు, మిగతా రోజుల్లో ఇతర పని నిమిత్తం ఇక్కడకు వస్తుంటారు. కాని వచ్చిన వారికి ఇక్కడ కూర్చుందామంటే కిరాణా షాపులు, చెట్ల వద్ద ఉండాల్సిన పరిస్థితి. ఏళ్లుగా ఇదే పరిస్థితి. అయినప్పటికి బస్టాండ్ నిర్మించడంలో సంబంధిత అధికారులకు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు.

కరువైన మూత్రశాలలు..

గ్రామాల నుంచి ప్రయాణికులు బస్సుల ద్వారా వారి గమ్యస్థానాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో ఆయా రూట్లలో బస్టాండ్లు లేక మూత్రశాలల కరువయ్యాయి. ఆసిఫాబాద్ నుంచి ఉట్నూర్ వెళ్లేవరకు మరెక్కడ బస్టాండ్ లేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.


ఆటోలో వెళ్తున్న ప్రయాణికులు

జైనూర్‌లో బస్టాండ్ లేక మూత్రశాలల కోసం ప్రయాణికుడు 70 కి.మీ బిగపట్టాల్సిందే. గతంలో చాలాసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్య విన్నవించినా పట్టించుకున్నా దాఖలాలు లేవు. మరోవైపు రోడ్లున్నా ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు అధికారులు నడపడడం లేదు. దీంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు కెరమెరిలో బస్టాండ్ తోపాటు మూత్రశాలలు నిర్మించాలని మండల వాసులు, ప్రయాణికులు కోరుతున్నారు.

బస్టాండ్ నిర్మించాలి



దుకాణం ముందు కూర్చున్నా. ఎక్కడ కూడా నీడ లేక ఇక్కడే గంటల తరబడి ఉన్నా. బస్టాండ్ ఉంటే సౌకర్యంగా ఉండేది. అధికారులు పట్టించుకుని బస్టాండ్ నిర్మించాలి.

– మడపచి చిన్ను, చింతకర్ర

మూత్రశాలలు లేక ఇబ్బంది



కెరమెరి మండలంలో మూత్రశాలలు లేవు. అవి లేకపోవడంతో చాలా ఇబ్బందిపడ్డా. గ్రామం అవతల ఉన్న పెద్దవాగు వద్దకు వెళ్లాల్సి వచ్చింది. బస్సులు ఆగే ప్రాంతానికి సమీపంలో మూత్రశాలలు నిర్మించాలి.

– కుమురం బొజ్జు, కరంజివాడ

రాములోరి పెళ్లిలో సేవా కార్యక్రమాలు


మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు


బీసీ సంఘం ఆధ్వర్యంలో..

ఆసిఫాబాద్‌అర్బన్: శ్రీరామనవమి ఉత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లోని కోదండ రామాలమంలో భక్తులకు బీజేపి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రాణాప్రతాప్‌లు హాజరై మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఖాండ్రె విశాల్, మండల అధ్యక్షులు ఈదులవాడ గణేష్, నాయకులు సూర్యప్రకాష్, వినోద్, నిఖిల్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

- జిల్లా పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు భక్తులకు మజ్జిగ, తాగునీటిని పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు హాజరై మజ్జిగ పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు అశోక్, నాయకులు శ్రీనివాస్, దాసరి రాజు, శైలేందర్, కోట వెంకన్న, అనసూర్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ ఆధ్వర్యంలో..

- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. సీఐ రాణాప్రతాప్, ఎస్సై గంగన్న, సంఘం జిల్లా అధ్యక్షులు రూప్‌నార్ రమేశ్, నాయకులు జక్కయ్య, ప్రశాంత్, ఆవిడపు ప్రణయ్, సుధాకర్, ప్రహ్లాద్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

షర్బత్ పంపిణీ

కెరమెరి: శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన శోభాయాత్రలో ముస్లిం సోదరులు, రోజా దీక్షాపరులు తియ్యటి పానీయం(షర్బత్) అందించి స్వేహభావాన్ని చాటారు. కులమత బేధాలను మైమరచి షర్బత్ అందించడం అభినందనీయమని ఉప సర్పంచులు రిజ్వాన్, నిసార్, డాక్టర్ నదీమ్ అన్నారు.


షర్బత్ అందిస్తున్న దీక్షాపరులు

ఆకట్టుకున్న శోభాయాత్ర

కెరమెరి: శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలో యువకులు, ఆంజనేయస్వామి భక్తులు గురువారం నిర్వహించిన శోభాయాత్ర ఆకట్టుకుంది. సాయంత్రం ప్రారంభమైన యాత్ర అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా యువకులు చేసిన నృత్యాలు అలరించాయి.


జెండాలతో నృత్యం చేస్తున్న యువకులు

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్
కుమురంభీం : దసరా
కాగజ్‌నగర్
వెంకటరమణ : దసరా
- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.20
సిమ్లామిర్చి	100
దోసకాయ	60
చామగడ్డ	80
వంకాయ	60
బీరకాయ	60
కాకరకాయ	60
బెండకాయ	60
అలసంద	40
దొండకాయ	60
పచ్చిమిర్చి	50
పాలకూర	40
సోరకాయ	60
చిక్కుడు కాయ	30
గోబి(పూల్)	40
క్యాబేజ	40

-ఆసిఫాబాద్‌అర్బన్